# టీఎస్ టీఆర్‌టీ
# స్కూల్ అసిస్టెంట్ మోడల్ పేపర్

ప్రతిభ

No. of Questions: 160 Maximum Marks: 80 Time: 2.30 Hrs

## తెలుగు (కంటెంట్)

**41.** తెలుగులో వచ్చిన మొదటి దేశి పురాణం?
1) మార్కండేయ పురాణం 2) బసవ పురాణం
3) సూత పురాణం 4) శివ పురాణం

**42.** శతక సాహిత్యంపై పరిశోధన చేసిన తొలి పరిశోధకుడు?
1) వంగూరి సుబ్బారావు 2) కె. గోపాలకృష్ణారావు
3) కాశీనాథుని నాగేశ్వరరావు
4) బిరుదురాజు రామరాజు

**43.** పురాణేతిహాసాల్లోని ఒక చిన్న కథను తీసుకుని వర్ణనాదులతో పెంచి, స్వతంత్ర కావ్యంగా రచించే ప్రక్రియ?
1) ఇతిహాసం 2) పురాణం
3) ప్రబంధం 4) యక్షగానం

**44.** 'అపర్ణ' నవలా రచయిత్రి ఎవరు?
1) బండారు అచ్చమాంబ 2) గోవిందరాజుల సీతాదేవి
3) సావిత్రి 4) వాసిరెడ్డి సీతాదేవి

**45.** 'ఆదికవి నన్నయ కాదు నన్నెచోడుడు' అని శాసనాధారాలతో నిరూపించిన పరిశోధకుడు?
1) మానవల్లి రామకృష్ణ కవి
2) ఆదిరాజు వీరభద్రరావు
3) గంటిజోగి సోమయాజులు 4) బి.ఎన్. శాస్త్రి

**46.** బలి చక్రవర్తి భార్య ఎవరు?
1) వింధ్యావళి 2) సుశీల
3) కోకిలాదేవి 4) సుగాత్రి

**47.** పంచతంత్రంలో కందుకూరి వీరేశలింగం అనువదించిన భాగాలు?
1) మిత్రలాభం, మిత్రభేదం
2) మిత్రలాభం, అపరీక్షిత కారకం
3) సంధి, విగ్రహం
4) లబ్ధ ప్రణాశం, అపరీక్షిత కారకం

**48.** 'రాకెట్టు రాయబారం' రచించింది?
1) గోపాల చక్రవర్తి 2) కె. బాపురెడ్డి
3) సోమసుందర్ 4) ఆరుద్ర

**49.** 'రాజు అమెరికా నుంచి వచ్చాడు' లో <u>నుంచి</u> దేన్ని తెలియజేస్తుంది?
1) రీత్యర్థం 2) పర్యాంతార్థం
3) అధికరణార్థం 4) అపాదానార్థం

**50.** ".....కాపురమ్మొచ్చిన కన్నె పాపాయి యిల్లు ఖాళీ చేసివెళ్లిపోయాడు.." అనే పంక్తిని ప్రపంచకావ్య భాండారంలోని గొప్ప పంక్తుల్లో ఒకటిగా తలచిన వారు?
1) గురజాడ 2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

**51.** జానపద గేయాలలో "పండుపాట" ఏ కథకు సంబంధించింది?
1) రామాయణ కథ 2) భాగవత కథ
3) భారత కథ 4) పౌరాణిక కథ

**52.** మధ్యాక్కరలు రాసిన కవులు?
1) నన్నయ, తిక్కన 2) తిక్కన, ఎర్రన
3) నన్నయ, ఎర్రన 4) సోమన, పోతన

**53.** భారతంలో అశ్వత్థామ ప్రయోగించిన అస్త్రం?
1) ఇంద్రాస్త్రం 2) నాగాస్త్రం
3) బ్రహ్మశిరోనామకాస్త్రం 4) పశుపాతాస్త్రం

**54.** 'మహత్వ కవిత్వ పటుత్వ సంపద' ఉన్న కవి?
1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పోతన

**55.** 'ఎలుక' అనే పదం ఏర్పడటంలోని ధ్వని పరిణామం?
1) లోప దీర్ఘత 2) సంప్రసారణం
3) అనుచిత విభాగం 4) తాలవ్యీకరణ

**56.** శిష్టుల ఉచ్చారణలో....
1) ఒత్తులు పోతాయి
2) చకారం సకారం అవుతుంది
3) సంయుక్త హల్లులు నిలుస్తాయి
4) గ, గె గా మారుతుంది.

**57.** విశిష్ట పదాంశానికి ఉదాహరణ?
1) సీతాకోకచిలుక 2) చెలికత్తె
3) పదిమంది కూలీలు 4) బొమ్మలు

**58.** 'నారద సింహాచలం' - దేనికి ఉదాహరణ?
1) సభ్యోక్తి 2) మృదూక్తి
3) అర్థవ్యాకోచం 4) లోకనిరుక్తి

**59.** 'కోటలు - గోడలు' అనేవి?
1) కనిష్ఠ భేదక యుగ్మం 2) గరిష్ఠ భేదక యుగ్మం
3) శూన్య పదాంశం 4) ఆమ్రేడిత పదాంశం

**60.** 'భయపడె' - ఇందులోని సంధి?
1) అనునాసిక సంధి 2) పడ్వాది సంధి
3) యడాగమ సంధి 4) పజ్ఞ్వ వర్ణ సంధి

**61.** భోజుడు తెలిపిన కావ్య భేదాలు?
1) 2 2) 4 3) 6 4) 8

**62.** కంద పద్యంలో నలం లేదా జగణం ఉండాల్సిన స్థానాలు?
1) ఏడో గణం, పదునాలుగో గణం
2) ఆరో గణం, పదునాలుగో గణం
3) మూడో గణం, ఏడో గణం
4) ఆరో గణం, పదహారో గణం

**63.** 'ఒంటి, ఎడు' అనేవి వ్యాకరణ పరిభాషలో....?
1) కతిపయార్థకాలు, దఘ్నార్థకాలు
2) పరిమాణార్థకాలు, అపత్యార్థకాలు
3) దఘ్నార్థకాలు, పరిమాణార్థాకాలు
4) కాలార్థకాలు, స్థలార్థకాలు

**64.** జీడికల్లు గ్రామ కవిగా, కర్షకుడిగా, రైతు జీవన విధానాన్ని వర్ణిస్తూ 'కాపు బిడ్డ' కావ్యం రాసిన కవి?
1) గంగుల శాయిరెడ్డి 2) వేంకట సుబ్బయ్య గుప్తా
3) దువ్వూరి రామిరెడ్డి 4) పల్లా దుర్గయ్య

**65.** "కలయో? వైష్ణవ మాయయో?" అంటూ ఆశ్చర్యపడిన పోతన పాత్ర?
1) గజేంద్రుడు 2) ప్రహ్లాదుడు
3) యశోద 4) గోపికలు

**66.** అల్మారా, బాతు అనేవి?
1) లాటిన్ భాషా పదాలు
2) పోర్చుగీసు భాషా పదాలు
3) ఉర్దూ భాషా పదాలు 4) మరాఠీ భాషా పదాలు

**67.** 'ధర్మార్థ కామ మోక్షేషు వైచక్షణ్యం కళాసుచ.....'అని కావ్య ప్రయోజనాలు చెప్పిన ఆలంకారికుడు, ఆయన రచన?
1) భామహుడు - కావ్యాలంకారం
2) మమ్మటుడు - కావ్యప్రకాశం
3) జగన్నాథ పండితరాయలు - రసగంగాధరం
4) భరతుడు - నాట్యశాస్త్రం

**68.** 'చంద్రుడు ఉదయించగానే కువలయంబులు వికసిల్లె-' అనేది ఏ వాక్యం?
1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం
3) సంయుక్త వాక్యం 4) మహా వాక్యం

**69.** భారతంలో ద్రుపదుని భార్య పేరు?
1) కోకిలాదేవి 2) సువర్చలా దేవి
3) మహాలక్ష్మీదేవి 4) వింధ్యావళీదేవి

**70.** తెలుగు రామయాణాల్లో మొదటిది?
1) భాస్కర రామాయణం
2) నిర్వచనోత్తర రామాయణం
3) రంగనాథ రామాయణం
4) కూచిమంచి రామాయణం

**71.** కందులు, పెసలు, మినుములు మొదలైన పదాలు?
1) సస్యవాచక శబ్దాలు 2) ధాన్యవాచక శబ్దాలు
3) రసవాచక శబ్దాలు 4) సర్వనామవాచక శబ్దాలు

**72.** వ్యావహారిక భాషోద్యమాన్ని గిడుగు రామమూర్తి చేపట్టడానికి ప్రేరణ కలిగించిన సందర్భం?
1) గురజాడ గిడుగు వారిని కలిసిన సందర్భం
2) సెట్టి లక్ష్మీనరసింహం గ్రీకు పురాణ కథలు రాసిన సందర్భం
3) ఏట్స్ దొర భాషా విషయమై గిడుగు వారిని కలిసిన సందర్భం
4) గిడుగు పాఠశాల సందర్శించిన సందర్భం

**73.** 'ఎరుకల నాంచారి కథ'ను తెలంగాణ ప్రాంతంలో పాడుకునే భిక్షుక జాతి?
1) బీరప్పలవారు 2) శారదకాండ్రు
3) వీరముష్టివారు 4) ఒగ్గు కళాకారులు

**74.** ఔత్సుక్యము, ప్రయత్నము, ప్రాప్త్యాశ, నియతాప్తి, ఫలాగమము- అనేవి నాటకంలో....?
1) పంచ సంధులు 2) అవస్థా పంచకం
3) భరతవాక్యం 4) అర్థ ప్రకృతులు

**75.** మతు బర్థకాలు?
1) కలది, కలవాడు 2) ఎడు, త వర్ణకాలు
3) ఒంటి, ఎడు 4) అట, ఇట

**76.** కిందివాటిలో తత్సమ శబ్దాలను గుర్తించండి.
1) కబ్బం, జేడు 2) కష్టం, గుహ
3) పూవు, చిత్తరువు 4) అయ్య, అమ్మ

**77.** *"నా తెలంగాణ నేడొక కుంతీమాత!*
*ప్రజలంతా దగాపడ్డ పాండవులు*
*అన్యాయానికి గురైన పాండవుల అజ్ఞాతకాలమైంది"*
అన్నది ఎవరు?
1) కొంపెల్లి వెంకట్ 2) నందిని సిధారెడ్డి
3) ఆచార్య జనార్దన్‌రావు 4) సలంద్ర

**78.** తెలుగు వచన రచనా శైలి క్రమ పరిణామానికి, సాహిత్య భాషా పరిణతికి సాక్ష్యంగా నిలిచిన శాసనం?
1) కుర్క్యాల బొమ్మలగుట్ట శాసనం
2) కామసాని శాసనం
3) ఆరుంబాక శాసనం 4) కొరవి శాసనం

**79.** ఊహాలోకాల్లో విహరిస్తున్న ఆధునిక కవిత్వాన్ని భూమార్గం పట్టించింది.. సామాన్య మానవుణ్ని సాహిత్యానికి మకుటధారిని చేసింది ఏ కవిత్వం?
1) భావ కవిత్వం 2) అభ్యుదయ కవిత్వం
3) అనుభూతివాద కవిత్వం 4) దళితవాద కవిత్వం

**80.** 'బసవలింగ శతకం' అనే నామాంతరం ఉన్న పాల్కురికి సోమన రచన?
1) చతుర్వేదసారం 2) బసవోదాహరణం
3) నమస్కారగద్య 4) చెన్నమల్లు సీసాలు

**81.** 'అసలు మా అమ్మే నడుస్తున్న వంటగదిలా ఉంది' అన్న కవయిత్రి?
1) సావిత్రి 2) కొండేపూడి నిర్మల
3) విమల 4) రావులపల్లి సునీత

**82.** దయానిధి, కోమలి పాత్రలు ఏ నవలలోనివి?
1) చిల్లర దేవుళ్లు 2) చివరకు మిగిలేది
3) వేయి పడగలు 4) రాజశేఖర చరిత్ర

**83.** 'సిరా' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
1) పోర్చుగీసు 2) డచ్ 3) తుర్కి 4) ఉర్దూ

**84.** అర్థ వ్యాకోచం పొందిన పదం?
1) సోమయాజి 2) కంపు
3) ఛాందసుడు 4) వైతాళికుడు

**85.** 'జల్ జలా' కవితా సంకలనం ఎవరిది?
1) ఖాదర్ మొహియుద్దీన్ 2) సలంద్ర
3) స్కైబాబా 4) సలీం

**86.** తాలవ్యీకరణం చెందని భాష?
1) గోండి 2) కన్నడం
3) తెలుగు 4) తమిళం

**87.** చప్పుడు, సవ్వడి, శబ్దం - అనే పర్యాయ పదాలున్న పదం?
1) తృణం 2) అస్వణం 3) క్వణం 4) ప్రణవం

**88.** అభినవగుప్తుడు తెలిపిన కావ్య ప్రయోజనం?
1) వ్యవహార జ్ఞానం 2) యశస్సు
3) అర్థకృతము 4) ఆనందం

**89.** మిన్నేరు, మున్నీరు... మొదలైన జానపద గేయ సంకలన కర్త?
1) బిరుదురాజు రామరాజు
2) తంగిరాల వెంకట సుబ్బారావు
3) నేదునూరి గంగాధరం 4) ఆర్.ఎస్. సుందరం

**90.** స్వభావం చేతనే ఐశ్వర్యం గలవాడు - అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) శివుడు 2) మహేశ్వరుడు
3) ముక్కంటి 4) ఈశ్వరుడు

**91.** ఈ ప్రాపంచిక ఆచ్ఛాదనలను చీల్చుకుని, కొత్త రక్తాన్ని ఇంజెక్టు చేయడానికి వచ్చిన కవిత్వం?
1) అభ్యుదయ కవితం 2) దిగంబర కవిత్వం
3) విప్లవ కవిత్వం 4) అనుభూతివాద కవిత్వం

**92.** ఉత్తర పదార్థ ప్రధానం కాని సమాసం?
1) కర్మధారయ సమాసం 2) ద్వంద్వ సమాసం
3) తత్పురుష సమాసం 4) ద్విగు సమాసం

**93.** కిందివాటిలో అనౌప విభక్తికం?
1) చేతికి 2) కంటిలో 3) పడమటి గాలి 4) ఊరికి

**94.** కుముదినీరాగ రసబద్ధ గుళిక యనగ చంద్రుడుదయించె కాంతి నిస్తంద్రుడగుచు - ఇందులోని అలంకారం?
1) ఉపమ 2) ఉత్ప్రేక్ష
3) అర్థాంతరన్యాస 4) రూపకం

**95.** నీచ పాత్రలకు పాత్రోచిత భాషను వాడిన తొలి నాటకం?
1) గయోపాఖ్యానం 2) విషాద సారంగధర
3) నాగానందం 4) కన్యాశుల్కం

**96.** శ్రీశ్రీ రాసిన 'ప్రభవ' కవితా సంపుటిలో ఏ కవితా ఛాయలు కనిపిస్తాయి?
1) భావ కవిత 2) అభ్యుదయ కవిత
3) స్త్రీవాద కవిత 4) అనుభూతివాద కవిత

**97.** 'ప్రతి పద్య చమత్కృతి' ఉన్న కవి?
1) రఘునాథ నాయకుడు
2) విజయ రాఘవ నాయకుడు
3) చేమకూర వేంకట కవి 4) తెనాలి రామకృష్ణుడు

**98.** 'అల్లిక జిగిబిగి' అనేది ఏ కవి కవితా లక్షణం?
1) నన్నయ 2) తిక్కన
3) అల్లసాని పెద్దన 4) నంది తిమ్మన

**99.** సరస్వతీ చతుర్ముఖ కృశానులను స్తుతించే పురాణాలు?
1) సాత్విక పురాణాలు 2) రాజస పురాణాలు
3) తామస పురాణాలు 4) ఉద్విగ్న పురాణాలు

**100.** పదహారు పద్యాలున్న కావ్యం?
1) కులకము 2) తారావళి
3) పంచరత్నాలు 4) శశికళ

**101.** కావ్యాలంకార సంగ్రహాన్ని అనుసరించి దిక్కులను ఏ సంఖ్యలతో సూచించవచ్చు?
1) 4 - 14 - 18 2) 2 - 4 - 8
3) 3 - 7 - 14 4) 4 - 8 - 10

**102.** 'విస్మయం' ఏ రసానికి స్థాయీ భావం?
1) రౌద్రం 2) వీరం 3) అద్భుతం 4) బీభత్సం

**103.** ఆఫ్రికన్ భాషలో mua అంటే నీరు. mua mua అంటే ఏమిటి?
1) నది 2) బావి 3) చెరువు 4) సముద్రం

**104.** "మంజీరనాదాలు" గేయ కావ్య రచయిత ఎవరు?
1) వేముగంటి నరసింహాచార్యులు
2) వట్టికోట ఆళ్వారుస్వామి
3) ఆచార్య కె. రుక్నుద్దీన్ 4) శాయిరెడ్డి

**105.** తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపానికి ఏర్పాటు చేసిన మకర తోరణాన్ని ఎక్కడి నుంచి స్వీకరించారు?
1) సాంచి స్తూపం 2) అమరావతి స్తూపం
3) కురుకుల్ల స్తూపం 4) పద్మ మహల్

**106.** ఇంద్రుని వజ్రాయుధం ఎవరి వెన్నెముక నుంచి తయారు చేశారు?
1) ఇంద్రుడు 2) దధీచి
3) వాలఖిల్యుడు 4) పురూరవుడు

**107.** తెలుగులో మణి ప్రవాళ శైలిని వాడిన తొలి కవి?
1) నన్నయ 2) తిక్కన
3) పోతన 4) పాల్కురికి సోమన

**108.** To gain our sympathy he always said that he was poor - అనే వాక్యానికి సరైన తెలుగు అనువాదం...
1) మా సానుభూతి చూరగొనడానికి అతనెప్పుడూ తాను బీదవాడినని చెప్పుకునేవాడు.
2) బీదవాడినంటూ మా సానుభూతి కోసం ప్రయత్నం చేస్తానన్నాడు
3) తాను బీదవాడిని కాబట్టి సానుభూతి చూపమన్నాడు.
4) తనపై సానుభూతి చూపడం తన బీదతనానికి చాలా మేలు.

→

# టీఎస్ టీఆర్‌టీ స్కూల్ అసిస్టెంట్ మోడల్ పేపర్

ప్రతిభ

**No. of Questions: 160** **Maximum Marks: 80** **Time: 2.30 Hrs**

**109.** 'మహా తగవరి' అనే తెలుగు పదం ఏ శాసనంలో కనిపిస్తుంది?
1) జింగిలిగుండు శాసనం
2) పొట్లదుర్తి మాలెపాడు శాసనం
3) కుర్క్యాల బొమ్మల గుట్ట శాసనం
4) మైదవోలు కొండమూడ జయవర్మ శాసనం

**110.** 'మోట' ను 'కపిల' అని ఏ ప్రాంతంలో వ్యవహరిస్తారు.
1) పూర్వ మండలం 2) దక్షిణ మండలం
3) ఉత్తర మండలం 4) మధ్య మండలం

**111.** "ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే"- అనే సామెతలోని లక్షణం?
1) ఆలంకారికత 2) అర్థ నిగూఢత
3) లయాత్మకత 4) వాస్తవికత

**112.** 'ఆరు నూరవడం' అనేది?
1) జాతీయం 2) సామెత 3) లోకోక్తి 4) సూక్తి

**113.** కనికట్టు విద్యను ప్రదర్శించే వారు ఎవరు?
1) పంబ వారు 2) వీరముష్టి వారు
3) బైండ్ల వారు 4) పిచ్చుక గుంట్లు

**114.** చిమ్మిలి దంచే సందర్భంలో పాడే రోకటిపాటకు ఏమని పేరు?
1) నాగీ గీతాలు 2) సువ్వి పాటలు
3) ఏలలు 4) జాజర పాటలు

**115.** వస్తాడు - పరుస్తాడు - పిసుకుతాడు - వేస్తాడు - అనే పొడుపు కథలోని లక్షణం?
1) సమస్యాత్మకత 2) రసాత్మకత
3) ఆలంకారికత 4) అపార్థద్యోతకత

**116.** నాటకంలో ఆకాశ భాషితానికి ఏమని పేరు?
1) చూళిక 2) అంకాస్యం
3) అర్థోపక్షేపకం 4) అవావతారం

**117.** 'శ్మశానం దున్నేశారు' నవలా రచయిత ఎవరు?
1) ఎన్.జి. రంగా 2) వేముల ఎల్లయ్య
3) డా. కేశవరెడ్డి 4) యండమూరి వీరేంద్రనాథ్

**118.** 'మ్యూజింగ్స్' ఎవరి రచన?
1) బిరుదురాజు రామరాజు 2) చలం
3) ఆరుద్ర 4) నార్ల వెంకటేశ్వరరావు

**119.** 'విమర్శ' ప్రధానంగా ఉండే ప్రక్రియ ఏది?
1) గల్పిక 2) కథానిక 3) నవల 4) ఆత్మకథ

**120.** హంస-కాకి కథ భారతంలోని ఏ పర్వంలోనిది?
1) శల్య పర్వం 2) భీష్మ పర్వం
3) ద్రోణ పర్వం 4) కర్ణ పర్వం

★ కింది పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి.

ధర్మ గుణము మించి ధనధాన్యములు లేవు
విద్యకన్న మించు విభవమేది
నీతి వేరె లేదు నిజముపల్కుటకంటె
తెలిసి కొమ్ము నీవు తెలుగుబిడ్డ

**121.** ధనధాన్యాలు కలిగి ఉండుటకంటె గొప్పదైంది ఏది?
1) హీన గుణం 2) దాన గుణం
3) ధర్మ గుణం 4) సత్య సంధత

**122.** పై పద్యంలో 'సంపద' అనే అర్థాన్నిచ్చే పదం ఏది?
1) ధర్మం 2) విభవం 3) నీతి 4) విద్య

**123.** ఈ పద్యంలోని మొత్తం సూర్యగణాల సంఖ్య ఎంత?
1) 5 2) 6 3) 8 4) 12

**124.** పై పద్యాన్ని రచించిన కవి ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు 2) నార్ల చిరంజీవి
3) గువ్వల చెన్నడు 4) కరుణశ్రీ

★ గద్యాన్ని చదివి కింది ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

జనపదం అంటే పల్లెటూరు. జనపదాల్లో ఉండేవారు జానపదులు. జానపదులు పాడే పాటలు లేదా గేయాలను జానపద గేయాలంటారు. వీటినే ఇంగ్లిష్‌లో ఫోక్ సాంగ్స్ అంటారు. ఉత్తర భారతదేశంలో జానపద గేయాలను 'లోక్ గీత్' లేదా 'లోక్ సాహిత్య' అంటారు. జానపద సాహిత్యం సమష్టి సంపద. శిష్ట సాహిత్యంలా కాకుండా, జానపద సాహిత్యం పలువురి చేతుల్లో పెరిగింది. ఇది దాని మొదటి లక్షణం. గేయ రచనా కాలం స్పష్టంగా ఉండకపోవడం మరో లక్షణం. నదీనదాలు, వాగులూ, వంకలూ మనకు ఉపయోగపడక సముద్రం పాలైనట్లే జానపద గేయ ప్రవంతి కూడా చాలా భాగం మనకు అందలేదు. జానపద సాహిత్యాన్ని భద్రపరచాల్సి ఉంది.

**125.** ఆంగ్లంలో జానపద గేయాలను ఏమంటారు?
1) లోక్ గీత్ 2) లోక్ సాహిత్య
3) ఫోక్ సాంగ్స్ 4) ఫోక్ లోర్

**126.** జానపదులు అంటే ఎవరు?
1) నగరాల్లో ఉండేవారు 2) పల్లెటూళ్లలో ఉండేవారు
3) పట్నాలలో ఉండేవారు 4) కొండల్లో ఉండేవారు

**127.** జానపద సాహిత్యం మొదటి లక్షణం?
1) అనిర్ణీత రచనాకాలం 2) జాతిని ప్రతిబింబించడం
3) అనాగరిక స్థితి 4) పలువురి చేతుల్లో పెరగడం

**128.** జానపద గేయాలను 'లోక్ గీత్' అని ఏ ప్రాంతంలో పిలుస్తారు?
1) ఉత్తర భారతదేశం 2) దక్షిణ భారతదేశం
3) మధ్య భారతదేశం 4) హిమాలయ సానువుల్లో

## తెలుగు మెథడాలజీ

**129.** తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఒక చిత్రాన్ని గానీ, దృశ్యాన్ని గానీ ప్రదర్శించి వాటి గురించి వ్యాసం రాయమన్నాడు. ఇక్కడ ఆ ఉపాధ్యాయుడు అనుసరించిన పద్ధతి?
1) ఆలోచనాత్మక పద్ధతి 2) పరిశోధన పద్ధతి
3) అభివర్ణన పద్ధతి 4) అనుకరణ పద్ధతి

**130.** "విద్యార్థులు పదాల మధ్య సంబంధాలను గ్రహిస్తారు" దీన్ని కనీస అభ్యసన స్థాయుల్లో ఏ విధంగా సూచిస్తారు?
1) 8.3.1 2) 6.3.1 3) 7.3.1 4) 9.3.1

**131.** "పురాణేతిహాసాల్లోని విశేషాలను వివరిస్తాడు" అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి స్పష్టీకరణ?
1) సృజనాత్మకత 2) సంస్కృతీ- సంప్రదాయాలు
3) భాషాంతరీకరణ 4) రసానుభూతి

**132.** ఉక్త లేఖనాన్ని వారానికి 3-4 సార్లు ఇవ్వాల్సిన తరగతులు ఏవి?
1) 1-2 తరగతులు 2) 2-3 తరగతులు
3) 3-4 తరగతులు 4) 4-5 తరగతులు

**133.** మన రాష్ట్రంలోని విషయ ప్రణాళికలన్నింటికీ ఆధారం ఏది?
1) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005
2) రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011
3) విద్యా హక్కు చట్టం - 2009
4) భారరహిత అభ్యసనం

**134.** నాలుగో తరగతి వాచకంలో ఎన్ని వాక్యాలున్న పేరాలు ఉండాలి?
1) 1-2 వాక్యాలు 2) 2-3 వాక్యాలు
3) 3-4 వాక్యాలు 4) 5-6 వాక్యాలు

**135.** విద్యార్థులు కోరిన టేపులను వినిపించే స్విచ్ భాషా ప్రయోగశాలలోని ఏ విభాగంలో ఉంటుంది?
1) వినే బూత్ 2) సలహాదారు బూత్
3) కంట్రోల్ గది 4) మాస్టర్ గది

**136.** విషయ వర్గీకరణ, విషయ గ్రహణం, విద్యార్థి లేఖనం, విద్యార్థి పఠనం, దోష సవరణ అనే సోపాన క్రమాన్ని అనుసరించే బోధన?
1) పద్య బోధన 2) గద్య బోధన
3) వ్యాకరణ బోధన 4) వ్యాస బోధన

**137.** రాజు అనే విద్యార్థి నిర్మాణాత్మక మూల్యాంకనంలో 50 మార్కులకు 48 మార్కులు సాధిస్తే ఆ విద్యార్థి పొందే గ్రేడు?
1) $A_1$ 2) $A_2$ 3) $B_1$ 4) $B_2$

**138.** ఉపాధ్యాయుడు పద్య బోధనలో చర్చను నిర్వహించేటప్పుడు విద్యార్థుల నుంచి రాబట్టడానికి వీలుకాని ధ్వని విశేషాలు, రచనా చమత్కారాలు, రసపోషణ, అలంకార విశిష్టత మొదలైన అంశాలను రాబడుతూ బోధించే పద్ధతి?
1) పూర్ణ పద్ధతి 2) ప్రతిపదార్థ పద్ధతి
3) ప్రశంసా పద్ధతి 4) ఖండ పద్ధతి

**139.** జిహ్వాగ్రం కఠిన తాలువు వైపు లేస్తే పుట్టే ధ్వనులు?
1) పూర్వాచ్చులు 2) మధ్యాచ్చులు



3) పశ్చిమాచ్చులు 4) కంఠ్యాచ్చులు

**140.** "ఆనందానుభూతితో పాటు జ్ఞానాన్ని కూడా పెంచుకోవడానికి, సృష్టికర్తలా సృజనాత్మక శక్తితో కొత్త సృష్టి చేయడానికి మాతృభాష మానవుడికి సాధనమవుతుంది" అని అభిప్రాయపడింది ఎవరు?
1) పి.బి. బల్లార్డ్ 2) డబ్ల్యూ. ఎం.రైబర్న్
3) గాంధీ 4) నెహ్రూ

**141.** విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసేది?
1) విద్యా ప్రణాళిక 2) విషయ ప్రణాళిక
3) మౌలిక విద్యా ప్రణాళిక 4) సంస్థాగత ప్రణాళిక

**142.** ప్రాజెక్టు పనులు ఏ కోవకు చెందిన మూల్యాంకనం?
1) నిర్మాణాత్మక మూల్యాంకనం
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం
3) సామర్థ్యాధార మూల్యాంకనం
4) ప్రాగుక్తిక మూల్యాంకనం

**143.** భాషా వాచకాల్లో భాషకు, భాషానైపుణ్యాలకు ప్రాధాన్యం ఉంటే, భాషేతర వాచకాల్లో దేనికి ప్రాధాన్యం ఉండాలి?
1) చిత్రాలకు 2) విషయానికి
3) సాహిత్యానికి 4) భాషాజ్ఞానానికి

**144.** ఒక ఉపాధ్యాయుడు తోలు బొమ్మలను ఉపయోగించి బోధించాడు. అతడు ఎన్నుకున్న బోధనోపకరణాలు?
1) శ్రవ్య బోధనోపకరణాలు
2) దృశ్యబోధనోపకరణాలు
3) దృశ్య శ్రవ్యబోధనోపకరణాలు
4) సాంకేతిక ఉపకరణాలు

**145.** వివిధ రాష్ట్రాల్లో ఒకే ప్రమాణాలను పాటించేందుకు అనుసరించే ప్రణాళిక?
1) విద్యా ప్రణాళిక 2) మౌలిక విద్యా ప్రణాళిక
3) సంస్థాగత ప్రణాళిక 4) విషయ ప్రణాళిక

**146.** 'దినచర్య' అనేది ఏ కోవకు చెందిన రచన?
1) ఉద్దీపన - అభివ్యక్తి- వాగ్రూపం - ఆత్మగతం
2) ఉద్దీపన - అభివ్యక్తి - లిఖితరూపం - ప్రకాశం
3) ఉద్దీపన - అభివ్యక్తి - వాగ్రూపం - ప్రకాశం
4) ఉద్దీపన - అభివ్యక్తి - లిఖితరూపం - ఆత్మగతం

**147.** పద్యబోధన ప్రధాన లక్ష్యం?
1) విషయ జ్ఞానం పెంపొందించుకోవడం
2) భాషా జ్ఞానాన్ని సాధించడం
3) రసానందాన్ని కలిగించడం
4) తార్కిక శక్తిని పెంపొందించడం

**148.** ఒక్క గుక్కలో అర్థవంతంగా పలకగలిగిన పద సముదాయం?
1) పలుకుమేర 2) చూపుమేర
3) నయనమితి 4) వాఙ్మితి

**149.** ప్రకృతి లయాత్మకం, ప్రతి పదార్థం ప్రకంపనాలు కలిగి ఉంటుంది. ఆ ప్రకంపనాల వల్ల శబ్దాలు ఏర్పడతాయని ప్రతిపాదించింది?
1) యోమిహో వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) డింగ్‌డాంగ్ వాదం 4) పూపూ వాదం

**150.** పాఠ్యబోధనలో భాగంగా నూతన పదజాలాన్ని పరిచయం చేస్తున్నప్పుడు, పద విభాగం చేస్తున్నప్పుడు వినియోగించాల్సిన పద్ధతి?
1) పఠన పద్ధతి 2) ఉదాహరణ పద్ధతి
3) చర్చా పద్ధతి 4) అనుకరణ పద్ధతి

**151.** బోధనలో సంక్లిష్టతలను తొలగించడానికి ఉద్దేశించిన బోధన?
1) సూక్ష్మ బోధన 2) బృంద బోధన
3) కార్యక్రమయుత బోధన
4) కంప్యూటర్ సహాయక బోధన

**152.** నాకేం తెలుసు? నాకేం తెలియాలి? నేనేం తెలుసుకున్నాను అనే వ్యూహాన్ని ఏమంటారు?
1) బోధనా వ్యూహం 2) KWL వ్యూహం
3) మైండ్ మ్యాపింగ్ వ్యూహం
4) కృత్యాధార వ్యూహం

**153.** అర్థాలు, నానార్థాలు, పర్యాయ పదాలు... మొదలైనవి ఏ సామర్థ్యానికి చెందుతాయి?
1) పదజాలం 2) స్వీయరచన
3) సృజనాత్మకత 4) ప్రశంస

**154.** 'పునర్బలనం' ఆవశ్యకతను నొక్కి చెప్పిన బోధన?
1) బృంద బోధన 2) సూక్ష్మ బోధన
3) కార్యక్రమయుత బోధన
4) కంప్యూటర్ సహాయక బోధన

**155.** ఖాళీలను పూరించడానికి అడిగిన ప్రశ్న ఏ లక్ష్యాన్ని సాధిస్తుంది?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) భాషాభిరుచి

**156.** జవాబులకు ఎన్ని పర్యాయాలు విలువ కట్టినా మార్కుల్లో మార్పు రాకూడదు - ఇది ఏ లక్షణం?
1) ప్రామాణికత 2) వస్తునిష్ఠత
3) ఔపయోగికత 4) విశ్వసనీయత

**157.** బోధనాభ్యసన సోపానాల్లో భాగమై విద్యార్థుల ప్రస్తుత పాఠ్యాంశాల సింహావలోకనానికి, రాబోయే పాఠ్యాంశాల గుర్తింపునకు తోడ్పడి, చురుకైన అభ్యసనానికి దోహదపడే ప్రశ్నలు లేదా వ్యాసక్తుల రూపంలో ఉండేవి?
1) నియోజనాలు 2) గృహ కృత్యం
3) ఇంటి పని 4) ప్రదర్శన

**158.** తొమ్మిది కనీస అభ్యసన సామర్థ్యాలకు గుర్తించిన మొత్తం ఉపసామర్థ్యాలు?
1) 95 2) 85 3) 75 4) 105

**159.** శ్రవణ ఉద్దేశం ఏది?
1) స్పష్టంగా, ధారాళంగా మాట్లాడటం
2) మంచి వక్తగా తీర్చిదిద్దడం
3) అవధానంతో విని, విషయాన్ని గ్రహింపజేయడం
4) స్వరభేదాలతో వాచికాభినయం ప్రదర్శింపజేయడం

**160.** ఉపాధ్యాయుడు మొదటి పంక్తిలో వాక్యాన్ని అందంగా రాసి ఇవ్వగా, విద్యార్థి ఆ రాతను ఆదర్శంగా చేసుకుని దాన్ని చూస్తూ కింది పంక్తుల్లో అలాగే రాసే లేఖనం?
1) ఉక్తలేఖనం 2) కాపీ రైటింగ్
3) చూచిరాత 4) దృష్టలేఖనం

## Key

| | | | | |
|---|---|---|---|---|
| 41-2 | 65-3 | 89-3 | 113-2 | 137-1 |
| 42-1 | 66-2 | 90-4 | 114-2 | 138-3 |
| 43-3 | 67-1 | 91-2 | 115-4 | 139-1 |
| 44-2 | 68-2 | 92-4 | 116-1 | 140-2 |
| 45-4 | 69-1 | 93-3 | 117-3 | 141-1 |
| 46-1 | 70-3 | 94-2 | 118-2 | 142-1 |
| 47-3 | 71-2 | 95-3 | 119-1 | 143-2 |
| 48-2 | 72-3 | 96-1 | 120-4 | 144-2 |
| 49-4 | 73-2 | 97-3 | 121-3 | 145-2 |
| 50-2 | 74-2 | 98-3 | 122-2 | 146-4 |
| 51-3 | 75-1 | 99-2 | 123-3 | 147-3 |
| 52-3 | 76-2 | 100-4 | 124-4 | 148-1 |
| 53-3 | 77-3 | 101-4 | 125-3 | 149-3 |
| 54-4 | 78-4 | 102-3 | 126-2 | 150-2 |
| 55-3 | 79-2 | 103-4 | 127-4 | 151-1 |
| 56-3 | 80-1 | 104-1 | 128-1 | 152-2 |
| 57-1 | 81-3 | 105-1 | 129-3 | 153-1 |
| 58-4 | 82-2 | 106-2 | 130-2 | 154-3 |
| 59-1 | 83-3 | 107-4 | 131-2 | 155-1 |
| 60-2 | 84-1 | 108-1 | 132-4 | 156-4 |
| 61-3 | 85-3 | 109-4 | 133-2 | 157-1 |
| 62-2 | 86-2 | 110-2 | 134-3 | 158-1 |
| 63-3 | 87-3 | 111-4 | 135-2 | 159-3 |
| 64-1 | 88-4 | 112-1 | 136-4 | 160-2 |

ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతి శ్రీప్రజ్ఞకి చెందిన నిపుణులు రూపొందించారు